## మహిళ అదృశ్యం

మహబూబాబాద్ రూరల్, జూలై 4: జిల్లా కేంద్రంలో యువతి అదృశ్యమైనట్లు టౌన్ సీఐ దేవేందర్ తెలిపారు. పట్టణంలోని దాసరి బజార్‌కు చెందిన రౌతు సుష్మా, సంపత్‌ల కుమార్తె భవాని ఈ నెల ఒకటిన సూర్యాపేటకు వెళ్లిందని, తిరిగి ఇంటికి రాలేదని పేర్కొన్నారు. బంధువుల వద్ద సైతం యువతి గురించి ఆరా తీసినా ఆచూకీ దొరకలేదన్నారు. భవాని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

తొర్రూరు, జూలై 4: పెళ్లికావడం లేదని మనస్తాపంతో మండలంలోని ఫత్తేపురం గ్రామానికి చెందిన కుంభం సంపత్‌రెడ్డి (38) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై జగదీశ్ కథనం ప్రకారం.. సంపత్‌రెడ్డి కొన్ని రోజులుగా వివాహం కావడం లేదని తీవ్ర మనస్తాపంతో బుధవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగాడు. అర్ధరాత్రి తీవ్ర అస్వస్థతకు గురవడంతో గమనించిన సోదరుడు యాకూబ్‌రెడ్డి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి తండ్రి ఉప్పల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

దంతాలపల్లి, జూలై 4: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన మండలంలో గురువారం జరిగింది. ఎస్సై కరుణాకర్ కథనం ప్రకారం.. మండలంలోని బీరిశెట్టిగూడేనికి చెందిన మిడ్తపల్లి రాధమ్మకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె ఉమారాణిని నర్సింహులపేట మండలం ముంగిమడుగు గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. ఈ క్రమంలో తల్లి తన పేరుపై ఉన్న భూమిని అమ్మగా వచ్చిన డబ్బుల్లో కొంత ఇవ్వమని ఉమారాణి అడిగింది. తల్లి నిరాకరించడంతో మనస్తాపానికి గురైన ఉమారాణి గత నెల 26న ఎలుకల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్‌లోని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. రాధమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఒకరి అరెస్ట్

నెల్లికుదురు, జూలై 4: ఒకరి మృతి కేసులో వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కే క్రాంతికిరణ్ తెలిపారు. మండలంలోని మేచరాజుపల్లి శివారు పెద్దతండాకు చెందిన బానోత్ నీలమ్మ, భర్త బానోత్ భద్రు పురుగుల మందు తాగారు. దవాఖానలో చికిత్స పొందుతూ నీలమ్మ మృతి చెందింది. ఆమె మృతికి కారణమైన అదే తండాకు చెందిన బానోత్ వీరన్నను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత

చిన్నగూడూరు, జూలై 4: మంగోరిగూడెం నుంచి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఎస్సై ఝాన్సీ కథనం ప్రకారం.. గ్రామంలోని రేషన్‌షాప్ నుంచి బియ్యాన్ని అక్రమంగా కోళ్లఫారంకు తరలిస్తున్నారని స్థానికులు అందించిన సమాచారంతో గురువారం తనిఖీలు చేపట్టామన్నారు. రవాణాకు సిద్ధంగా ఉన్న 5క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అందుకు బాధ్యులైన రేషన్ డీలర్, ఆటో డ్రైవర్, కోళ్లఫారం యజమానిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ పర్యటన

దంతాలపల్లి, జూలై 4: మండలంలోని వాల్యతండా, లక్ష్మీపురం గ్రామాలను గురువారం అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుధ్య పనులు చేపట్టాలని అధికారులను ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**LOST DOCUMENT**

I, MOTHUKURI MAHENDER, S/O. LATE. M.LAXMAN RAO, R/o. H.No. 2-8-638/1/1, Bhavani Nagar, NGO's Colony, Hanumakonda Dist., Lost my **Original document bearing No. 12766/2007, Dt. 25-07-2007,** while copying in xerox at Subedari, Hanmakonda, and not traced out till today. If anybody found please cont. above address.
NTW-00

**WANTED**

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

తొర్రూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

# మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కృషి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, జూలై 4: తొర్రూరు మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన, కమిషనర్ పీ శాంతికుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వార్డుల వారీగా అభివృద్ధి పనులపై పాలక మండలితో చర్చించారు. ఇప్పటికే వార్డుల్లో రూ.62కోట్లతో పనులు ప్రారంభమయ్యాయని, మున్సిపల్ నిధులను ప్రజలకు అవసరమయ్యే రీతిలో ఖర్చు అయ్యేలా ప్రతి కౌన్సిలర్ కృషి చేయాలన్నారు. సిబ్బంది తక్కువగా ఉండడంతో పారిశుధ్యానికి ఇబ్బందిగా ఉందని, వారిని పెంచేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానన్నారు. రానున్న రోజుల్లో తొర్రూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అధికారుల కొరత ఉన్నందున రెగ్యులర్ అధికారులను నియమించడానికి తన వంత సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. కాగా, సమావేశం ప్రారంభానికి ముందు మున్సిపల్ చైర్మన్ చాంబర్‌లో కూర్చున్న సందర్భంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. 10 నిమిషాల పాటు చూసి కరెంట్ రాకపోవడంతో సమావేశ మందిరానికి వెళ్లారు. కొద్ది సేపు విద్యుత్ అంతరాయం నడుమనే మీటింగ్ కొనసాగింది. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగు సురేందర్‌రెడ్డి, ఏఈ రంజిత్, కౌన్సిలర్లు భూసాని రాము, తునం రోజా, తూర్పాటి సంగీతా రవి, పేర్ల యమునా జంపా, ధరావత్ సునీతా జైసింగ్, గజానంద్, రేవతీ శంకర్, నాగజ్యోతీ నాగరాజు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అర్హులందరికీ 'రైతు భరోసా'..**

తొర్రూరు: అర్హులైన రైతులకు రైతు భరోసా అందజేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఈ పథకంపై సలహాలు, సూచనల కోసం పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 5-10 ఎకరాల వరకు పరిమితి విధించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతుల అభిప్రాయాలు ప్రభుత్వానికి విన్నవిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యేపై జడ్పీటీసీ ఆగ్రహం**

రైతు భరోసా పథకం అమలుకు సంబంధించిన సమావేశంలో ఎమ్మెల్యే రైతులకు సమయం కేటాయించకుండా ఎలా వెళ్తున్నారని జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ సభలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సందేహాలు, సమస్యలపై వివరణ ఇవ్వకుండా ఎలా సభనుంచి వెళ్తున్నారని, ఇదేనా రైతులపై ఎమ్మెల్యేకు ఉన్న ప్రేమ అని ప్రశ్నించారు. పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు జడ్పీటీసీని సముదాయించే ప్రయత్నం చేశారు. ఏవో మురళీమోహన్, డైరెక్టర్లు బానోత్ వెంకన్న, జక్కుల పాపిరెడ్డి, యనమల ప్రమీళ, కేతిరెడ్డి పాపిరెడ్డి, ఇన్‌చార్జి సీఈవో సంతోష్, ఏఈవోలు రవితేజ, భరత్‌చంద్ర, ఆమని, ప్రవళిక, యశ్విని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేయాలి : కలెక్టర్

మహబూబాబాద్, జూలై 4: ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు, బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. గురువారం ఐడీవోసీలోని కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకర్లు, అధికారులతో జిల్లాస్థాయి డీసీసీ, డీఎల్‌ఆర్సీ సమీక్షా సమావేశాన్ని లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఆర్ సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక, స్వశక్తి సంఘాల రుణాల రికవరీలు సకాలంలో వచ్చేలా చూడాలన్నారు. 2024-2025 ఏడాదికి జిల్లా రుణాల లక్ష్యం రూ.4581.25 కోట్లు, పంట రుణాల లక్ష్యం రూ.1847 కోట్లు అని తెలిపారు. అనంతరం బ్యాంకర్ల వారీగా అందిస్తున్న రుణాల మంజూరు, లక్ష్యాల గురించి సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్ని బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు పక్కగా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్, ఆర్బీఐ ప్రతినిధి డియోజిత్ భర్వ, డీవీహోచ్‌వో మరియన్న, అధికారులు పాల్గొన్నారు.

## అనాథలకు సాయం అందించాలి

మహబూబాబాద్, జూలై 4: అనాథాశ్రమాల్లో ఉండే వారికి ప్రతి ఒక్కరూ సాయం అందించాలని మహబూబాబాద్ లయన్స్ క్లబ్ కార్యదర్శి చాడ అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం అశోక్‌రెడ్డి-నేహా దంపతుల కుమారుడు అగస్త్య పుట్టినరోజు సందర్భంగా జిల్లా కేంద్రం శివారులోని ఆశా అనాథాశ్రమంలో 25 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేసి మాట్లాడారు. నేటి సమాజంలో అనాథలను చేరదీసి వారి ఆలనాపాలనా చూడడం గొప్ప విషయమన్నారు. అనంతరం చిన్నారులతో కలిసి సహపంక్తి భాజనాలు చేశారు. కార్యక్రమంలో లయన్ రీజినల్ చైర్మన్ రామసహాయం వెంకట్‌రెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ అనుమాల వెంకటేశ్వర్లు, లయన్ ఇమ్మిడియట్లీ ఫాస్ట్ చైర్మన్ మాధవపెద్ది వెంకట్‌రెడ్డి, మహబూబాబాద్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, కోశాధికారి అనుమాల సిద్ధార్థ్, పీవీ ప్రసాద్, డాక్టర్ వీరన్న, జ్యోతి, ప్రదీప్‌రావు, అన్వేశ్ పాల్గొన్నారు.

## ప్రజాసేవలో గుర్తింపు పొందాలి

పెద్దవంగర, జూలై 4: ప్రజాసేవలో గుర్తింపు పొందాలని జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి, ఎంపీడీవో బీ వేణుమాధవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీలకు పదవీకాలం ముగియడంతో వారిని సన్మానించి మాట్లాడారు. అదే స్ఫూర్తితో ప్రజలకు సేవ చేసేందుకు మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, ఏఈ సురేశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంపీటీసీలను సన్మానిస్తున్న ఎంపీడీవో వేణుమాధవ్, కార్యదర్శులు

## బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థులు

అమ్రీన్

జశ్వంత్

కురవి/ దంతాలపల్లి, జూలై 4: కురవి మండలంలోని నేరడ మోడల్ స్కూల్‌లో పదో తరగతి పూర్తి చేసిన షేక్ అమ్రీన్, దంతాలపల్లి జడ్పీఎస్ఎస్ విద్యార్థి కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన రాచ్చకొండ జశ్వంత్ పదిఫలితాల్లో టాపర్‌గా నిలిచి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్స్ అరుణ, వేణుమాధవ్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయా పాఠశాలల అధ్యపకులు అభినందించారు.

## వెంకన్న హుండీ ఆదాయం రూ.1,00,340

నర్సింహులపేట, జూలై 4: మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామికి కానుకల ద్వారా భక్తులు సమర్పించిన హుండీ ఆదాయాన్ని గురువారం దేవాదాయశాఖ పరిశీలకురాలు నందనం కవిత పరిశీలనలో ఈవో వేణుగోపాల్ ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీ ఆదాయం రూ.1,00,340 వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శేఖర్, అర్చకులు శ్రీనందచార్యులు, రామాచార్యులు ఉన్నారు.

## 'నీట్' అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

నర్సింహులపేట/ డోర్నకల్/ గార్ల/ కురవి/ చిన్నగూడూరు, జూలై 4: నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థలను బంద్ చేశారు. జిల్లాలో బంద్ విజయవంతమైంది. మండల కేంద్రాల్లో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీట్ అక్రమాలపై తక్షణమే బాధ్యత వహించి పీఎం, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్నారు. నిత్యం మతోన్మాదంతో దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని మండి పడ్డారు. కార్యక్రమంలో దిలీప్‌కుమార్, సతీశ్, అనిల్, యాదగిరి, శ్రీను, సోమేశ్, యాకన్న, శ్రీకాంత్, ఉదయ్, ఉపేందర్ ఉన్నారు.

కురవి: గుడిసెంటర్‌లో నినాదాలు చేస్తున్న విద్యార్థులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు

## ట్రాన్స్‌ఫార్మర్లలో రాగివైర్ చోరీ..

కొత్తగూడ, జూలై 4: మండలంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి వైర్లను నెల రోజుల వ్యవధిలో ఐదు సార్లు ధ్వంసం చేసిన గుర్తు తెలియన వ్యక్తులు చోరీ చేరు. పొగుళ్లపల్లిలో 3, ఓటాయిలో ఒకటి, పోలారంలో ఒకటి చొప్పున మొత్తం ఐదు ట్రాన్సఫార్మర్లలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పొలాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను టార్గెట్ చేస్తూ ఎక్కువగా చోరీలు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామాల్లో చిత్తు కాగితాల కోసం తిరుగుతున్న మహిళలుగా పోలీసులు భావిస్తున్నారు. తక్షణమే ఆ ముఠాను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## టిప్పర్ల బ్యాటరీలు..

డోర్నకల్, జూలై 4: మండలంలోని ముల్కలపల్లి సమీపంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉన్న మూడు టిప్పర్లలో ఆరు బ్యాటరీలను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి చేశారు. వాటి విలువ రూ.70 వేలు ఉంటేందని టిప్పర్ల యజమాని సామినేని సతీశ్ తెలిపాడు. డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు.

## 'రైతు భరోసా' అందించాలి

డోర్నకల్, జూలై 4: రైతు భరోసా పథకం అందించాలని గొల్లచర్ల రైతు వేదికలో గురువారం రైతులు తమ అభిప్రాయాలను అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 5-10 ఎకరాల వరకు సాగు చేస్తున్న భూమికి మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని రైతులు అధికారులను కోరారు.

**రైతుల అభిప్రాయాల సేకరణ**

గూడూరు: రైతుభరోసాపై స్థానిక పీఏసీఎస్‌లో గురువారం రైతుల అభిప్రాయాలు సేకరించారు. చైర్మన్ చల్లా లింగారెడ్డి అధ్యక్షతన, డీఏవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నాయని, పట్టా పాస్‌బుక్స్, పహాణీలు లేవని, సర్వే చేసి రైతు భరోసా ఇవ్వాలని కోరారు. మరి కొందరు గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు.

## మహిళలకు అండగా 'భరోసా' : ఏఎస్పీ

మహబూబాబాద్, జూలై 4: మహిళలకు 'భరోసా' సెంటర్ అండగా నిలుస్తుందని అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌ను ఎస్పీ ఆదేశాల మేరకు ఆయన సందర్శించారు. ఈ కేంద్రం నుంచి మహిళలకు అందించాల్సిన సేవలను సంబంధిత అధికారులకు సూచించారు. అందుబాటులో ఉన్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్, సమావేశ గదులు, స్టేట్‌మెంట్ రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ.. లైంగిక దాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసిన ప్పటి నుంచి కేసు ట్రయల్‌కు వచ్చే వరకు భరోసా సెంటర్‌లో అన్ని రకాల వసతులు అందిస్తుందన్నారు. సైకలాజిస్ట్‌లు, న్యాయాధికారి, పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతోనే భరోసా సెంటర్‌ను పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎస్సై మాలోత్ రమాదేవి, భరోసా టీం సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎస్పీ చెన్నయ్య

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

# అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తాం

### ఎమ్మెల్యే మురళీనాయక్, చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, జూలై 4: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం 36వ వార్డులో ఎన్డీఆర్ఎఫ్, జనరల్ ఫండ్‌తో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. సీసీరోడ్డు పనుల్లో ఎలాంటి అవకతవకలు జరిగినా, నాణ్యత లోపించినా కఠిన చర్యలుంటాయని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ప్రతి వార్డులోని సమస్యలపై నివేదిక తయారు చేసి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్‌యాదవ్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డీఈ ఉపేందర్, వార్డు కౌన్సిలర్ నీర జరెడ్డి, విజయ్‌సారథిరెడ్డి, అజయ్‌సారథిరెడ్డి పాల్గొన్నారు.

**గ్రామాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం**

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ, ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు, వారికి సేవకులుగా ఉండి సమస్యలను తెలుకొని పరిష్కరించాలన్నారు. అనంతరం ఎంపీపీ, మండల సభ గౌరవ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, ఎంపీపీ భూక్యా మౌనిక, వైస్ ఎంపీపీ ఎల్లి మల్లయ్య, ఎంపీటీసీలు రాంరెడ్డి, మంగీలాల్, శ్రీపాల్ రెడ్డి, రామచంద్రు, బీ బద్రి, వీ రోజా, రాంచంద్రమ్మ, నరేశ్, సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే మాట్లాడుతుండగా కరెంట్ కట్**

మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గౌరవ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతుండగా కరెంట్ పోయింది. సుమారుగా గంట పాటు కరెంట్ పోవడంతో ఎంపీటీసీలు, అధికారులు ఉక్కపోతకు ఇబ్బంది పడ్డారు. గతంలో ఇలా కరెంట్ పోలేదని, ఈ మధ్య పదేపదే కరెంట్ పోతుందని, ఎమ్మెల్యే మాట్లాడుతుండగా కరెంట్ పోవడంపై సమావేవంలో పాల్గొన్న వారు చర్చించుకున్నారు.

# ఘనంగా మాజీ మంత్రి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు

పెద్దవంగర, జూలై 4: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పెద్దవంగరలో జడ్పీటీసీ జ్యోతిర్మయి, పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య బీఆర్ఎస్ కార్యాలయంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆయా గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, బీఆర్ఎస్ నాయకులు సుధీర్‌కుమార్, దుంపల సమ్మయ్య, జ్ఞానేశ్వరాచారి, మనోహర్‌గౌడ్, రఘు, భాస్కర్‌రావు, రాజేందర్‌నాయక్, భీమానాయక్, వెంకట్‌రెడ్డి, షర్ఫుద్దీన్, గంగాధర్‌యాదవ్, వీరన్నయాదవ్, కృష్ణమూర్తి, శ్రీను, సోమయ్య, రామ్మూర్తిగౌడ్, రవి, సోమిరెడ్డి, హరీశ్ యాదవ్, రామ్మూర్తియాదవ్, భిక్షపతి, వేణుసాగర్, యాకన్న, అనుదీప్, కార్తీక్‌యాదవ్ ఉన్నారు.

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

తొర్రూరు: తొర్రూరు పట్టణంలోని విశ్రాంతి భవన్‌లో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 60 యూనిట్ల రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీకి అందజేశారు. అనంతరం 9వ వార్డు కౌన్సిలర్ చకిలేల అలివేణి నాగరాజు, 3వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి సంగీత రవి ఆధ్వర్యంలో రవి టెంట్ హౌస్ వద్ద అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు మాట్లాడారు. మాజీ మంత్రి దయాకర్‌రావు చేసిన పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిని ప్రజలు మరువలేరన్నారు. పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎంపీపీ తూర్పాటి చిన్ని అంజయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లమాస ప్రమోద్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు జైసింగ్, నాగరాజు, వీరభద్రరావు, వీరారెడ్డి, మణిరాజ్, జంపన్న, ఉప్పలయ్య, వెంకన్న, ఉపేందర్, అశయ్య, భూపతి, వెంకట్‌రెడ్డి, జనార్దన్‌రాజు, వెంకన్న, భీమానాయక్, సురేశ్‌నాయక్, అరుణ్ నాయక్, తొర్రూరు మండల, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు మంగళపల్లి వినయ్, యర్రం రాజు, పల్లె యాకన్న, ఆవుల ఉపేందర్, వినోద్ పాల్గొన్నారు.

పెద్దవంగర: కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ జ్యోతిర్మయి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు

తొర్రూరు: రక్తదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు

# ప్రత్యేకాధికారుల బాధ్యతల స్వీకరణ



సుధాకర్

నరసింహమూర్తి

ఎర్రయ్య

సురేశ్

కేసముద్రం/ డోర్నకల్/ గూడూరు/ కొత్తగూడ, జూలై 4: జిల్లాలోని మండల కేంద్రాల్లో మండల ప్రజాపరిషత్ ప్రత్యేకాధికారులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కేసముద్రం ప్రత్యేకాధికారిగా జిల్లా పశువైద్యాధికారి సుధాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సుధాకర్‌కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. డోర్నకల్ మండల ప్రత్యేకాధికారిగా నరసింహమూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్, సర్వేలాండ్ రికార్డుశాఖ అధికారిగా పని చేస్తున్న ఈయనకు ప్రత్యేకాధికారి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎంపీడీవో శ్రీనివాస రావు, ఎంపీవో మీర్జా మున్వర్‌బేగ్ అభినందనలు తెలిపారు. గూడూరు మండల ప్రత్యేకాధికారిగా ఐటీడీఏ డీడీగా పనిచేస్తున్న ఎర్రయ్య బాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రజపాలన దరఖాస్తుల స్వీకరణకు సైతం ఎర్రయ్య ప్రత్యేక అధికారిగా పనిచేశారు. కొత్తగూడ మండల ప్రజాపరిషత్ స్పెషలాఫీసర్‌గా గ్రౌండ్ వాటర్ డీడీ వీ సురేశ్ బాధ్యతలు స్